**280వ అధ్యాయం**

# ٢٨٠ - بَابُ تَحْرِيمِ الْهِجْرَانِ بَيْنَ الْمُسْلِمِينَ فَوْقَ ثَلاَثَةِ أَيَّامٍ إِلاَّ لِبِدْعَةٍ فِي الْمَهْجُورِ، أَوْ تَظَاهَرَ بِفِسْقٍ، أَوْ نَحْوِ ذٰلِكَ

# ముస్లింలు పరస్పరం మూడురోజులకు మించి మాట్లాడుకోకుండా ఉండటం నిషిద్ధం. అయితే ధర్మంలో కొత్తపోకడలు సృష్టించేవారితో లేక బహిరంగంగా పాపాలు చేసేవారితో తెగత్రెంపులు చేసుకోవచ్చు

قَالَ اللهُ تَعَالى : ﴿إِنَّمَا الْمُؤْمِنُونَ إِخْوَةٌ فَأَصْلِحُوا بَيْنَ أَخَوَيْكُمْ﴾ [الحجرات : ١٠].
وقَالَ تَعَالَى : ﴿وَلَا تَعَاوَنُوا عَلَى الْإِثْمِ وَالْعُدْوَانِ﴾ [المائدة : ٢].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వాసులు పరస్పరం అన్నదమ్ములు, కనుక మీ సోదరుల మధ్య సంబంధాలను సంస్కరించండి." *(హుజురాత్:10)*

"పాపకార్యాలలో, అత్యాచారాలలో ఎవరితోనూ సహకరించకండి." (మాయిద: 2)

## ముఖ్యాంశాలు

1) గొడవ పడటం, సంబంధాలు త్రెంచుకొని ఉండటం సౌభ్రాతృత్వ విధానానికి విరుద్ధం. అందుకే పరస్పరం గొడవపడ్డ ముస్లింల మధ్య సంధి కుదుర్చమని ముస్లింలను ఆదేశించటం జరిగింది. అప్పుడే విశ్వాసుల సౌభ్రాతృత్వం భాసిల్లుతుంది.

2) షరీఅత్ పరమైన కారణమేదీ లేకుండా మాట్లాడుకోకుండా ఎడమొహం, పెడ మొహంతో ఉండటం పాపం, అన్యాయం. కనుక దాన్ని ప్రోత్సహించటం కూడా పాపమే. ఇస్లాం దాన్ని కూడా నివారించింది. పైగా ఇలాంటి సందర్భాల్లో వారి మధ్య సంధి కుదర్చటం తప్పనిసరి అని అంటుంది.

١٥٩٣ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْه قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا تَقَاطَعُوا، ولا تَدَابَرُوا، وَلَا تَبَاغَضُوا،

1593. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీరు పరస్పరం సంబంధాలు త్రెంచుకోకండి. ఎడమొహం, పెడమొహంతో ఉండకండి. పరస్పరం

وَلَا تَحَاسَدُوا، وَكُونُوا عِبَادَ اللهِ إخْوَاناً. وَلا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوقَ ثَلاثٍ» متفقٌ عليه.

ద్వేషించుకోకండి. అసూయ చెంద కండి. దైవదాసులారా! పరస్పరం అన్న దమ్ములుగా ఉండండి. ఒక ముస్లిం తోటి (ముస్లిం) సోదరునితో మూడు రోజులకు మించి మాట్లాడకుండా ఉండరాదు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

'హిజ్రాన్' అంటే సంబంధాలు త్రెంచుకొని పరస్పరం మాట్లాడుకోకుండా ఉండటం. పై హదీసులో పేర్కొనబడిన పనులన్నీ సౌభ్రాతృత్వానికి విరుద్ధమైనవి కనుక వాటిని వారించటం జరిగింది. దీనికి భిన్నంగా ఇస్లామీయ సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పమని ముస్లింలకు ఆదేశించబడింది.

١٥٩٤ ـ وَعَنْ أَبي أَيُّوبَ رَضِيَ اللهُ عَنهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثِ لَيَالٍ: يَلتَقِيَانِ، فَيُعرِضُ هذا وَيُعرِضُ هذَا، وَخَيْرُهُما الَّذِي يَبْدَأُ بالسَّلامِ» متفقٌ عليه.

1594. హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఒక ముస్లిం తోటి (ముస్లిం) సోదరునితో మూడు రాత్రులకు మించి సంబంధాలు త్రెంచుకొని ఉండటం, పరస్పరం ఎదురుపడినప్పుడు ఎడమొహం పెడమొహంతో ఉండటం ధర్మసమ్మతం కాదు. వారిద్దరిలో ముందుగా సలాం చేసేవాడే ఉత్తముడు. (బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని అదబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఇస్లాం ఒక సహజ ధర్మం. అందుకే సహజ విషయాల్లో, వ్యవహారాల్లో అందులో అనుకూలం మేరకు సౌకర్యం ఉంచబడింది. ఇద్దరు ముస్లింల మధ్య ఏ కారణంగానయినా గొడవ జరిగితే సహజంగానే వారి మనసుల్లో తమ ప్రత్యర్థి పట్ల సంకుచితత్వం, అక్కసు మాలిన్యం చేరుకుంటుంది. దాని మూలంగా వారు పరస్పరం కలుసుకొని మాట్లాడుకోలేరు.

ఇస్లామీయ షరీఅతు ఈ సహజమైన సంకుచితత్వాన్ని అంగీకరించి మూడురోజుల వరకు ప్రత్యర్థులు మాట్లాడుకోకుండా ఉండటానికి అనుమతినిచ్చింది. అయితే ఎక్కువ రోజుల వరకు సంబంధాలు త్రెంచుకొని ఉంటే అది తీవ్ర విద్వేషానికి, శత్రుత్వానికి దారితీస్తుంది. దానిమూలంగా సమాజంలో మరింత అల్లకల్లోలం వ్యాపిస్తుంది. బంధువుల మధ్య అంతరాల అగాధాలు పెరిగిపోతాయి. స్నేహ సంబంధాలు పాడయిపోతాయి.

2) ముందుగా సలాం చేయటంలోని ప్రాముఖ్యతను వివరించి సంబంధాలను పునరుద్ధరించుకోవటానికి ఒక సులభమైన మార్గాన్ని సూచించడం జరిగింది. ఎందుకంటే సలాం చేయటం మూలంగా ప్రేమ పెరుగుతుంది. సంభాషణ మొదలవుతుంది.

١٥٩٥ - وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «تُعْرَضُ الأَعْمَالُ في كُلِّ اثْنَيْنِ وَخَميسٍ، فَيَغفِرُ اللهُ لِكُلِّ امْرِئٍ لَا يُشْرِكُ بِاللهِ شَيْئاً، إِلَّا امْرءاً كَانَت بَيْنَهُ وَبَيْنَ أَخِيهِ شَحْنَاءُ، فَيَقُولُ: اتْرُكُوا هٰذَينِ حَتَّى يَصْطَلِحَا» رواه مسلم.

1595. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రతి సోమ, గురువారాల్లో కర్మలు ప్రవేశపెట్ట బడతాయి. ఆ రోజు అల్లాహ్‌కు ఎవరినీ సహవర్తులుగా నిలబెట్టని ప్రతి ఒక్కణ్ణీ అల్లాహ్ క్షమిస్తాడు. కాని తనకూ తన తోటి (ముస్లిం) సోదరునికి మధ్య శత్రుత్వమున్న వాణ్ణి మాత్రం క్షమిం చడు. అతడి గురించి ఇలా అనటం జరుగుతుంది: 'వీరిద్దరూ సంధి కుదు ర్చుకునే దాకా గడువు ఇవ్వండి.' (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని బిర్ర్, సిలా ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

షరీఅత్ పరమైన కారణంలేని పరస్పర శత్రుత్వం దేవుని క్షమాభిక్ష లభించకుండా చేస్తుంది.

١٥٩٦ - وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «إِنَّ الشَّيْطَانَ قَدْ أَيِسَ أَنْ يَعْبُدَهُ الْمُصَلُّونَ في

1596. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నానని హజ్రత్ జాబిర్ (రజి) తెలియజేశారు: అరబ్బు ద్వీపంలోని నమాజీలు ఇక తనను

جَزِيرَةِ العَرَبِ، وَلكِنْ فِي التَّحْرِيشِ بَيْنَهم» رواه مسلم. «التَّحْرِيشُ»: الإِفسَادُ وَتغيِيرُ قُلُوبِهم وَتَقَاطُعُهُم.

ఆరాధించరని షైతాన్ నిరాశ చెందాడు. అయితే వారిమధ్య గొడవలు సృష్టించటంలో మాత్రం అతను (విజయం సాధిస్తాడు సుమా!) (ముస్లిం)

'తహ్రీష్' అంటే గొడవలు సృష్టించటం, మనసుల్ని మార్చటం, సంబంధాలను త్రెంచటం.

(సహీహ్ ముస్లింలోని సిఫతుల్ ఖియామతి వల్ జన్నతి వన్నార్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

1) ముహమ్మద్ (సల్లం) నిజంగా దైవప్రవక్త (సల్లం) అని చెప్పటానికి ఈ హదీసు ప్రబల నిదర్శనం. ముస్లింలు పరస్పరం గొడవ పడి సంబంధాలు త్రెంచుకుంటారనీ, ఇదంతా షైతాన్ యొక్క కుచేష్టల మూలంగా, వాడి దుష్టప్రేరేపణల మూలంగానే జరుగుతుందని ఆయనెప్పుడో చెప్పారు. ఆ భవిష్యవాణి నిజమని రుజువయింది.

2) పై హదీసులో నమాజీలంటే ముస్లింలని భావం.

١٥٩٧ - وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهجُرَ أَخَاهُ فَوْقَ ثَلاثٍ، فَمَنْ هَجَرَ فَوْقَ ثَلاثٍ، فَمَاتَ دَخَلَ النَّارَ». رَوَاهُ أَبو دَاود بِإِسْنَادٍ عَلى شَرْط البُخَارِيِّ ومُسلم.

1597. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ ముస్లిం కూడా తోటి (ముస్లిం) సోదరుని మీద కోపంతో మూడు రోజులకు మించి అతనితో మాట్లాడకుండా ఉండరాదు. మూడురోజులకు మించి మాట్లాడకుండా ఉన్న స్థితిలో చనిపోతే అతను నరకానికి వెళ్తాడు. (అబూదావూద్ దీనిని బుఖారీ షరతులను అనుసరించి ఉన్న 'సనదు' ఆధారంగా వెలికి తీశారు)

(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

తాను చేసిన పాపానికి శిక్షగా అతను నరకానికి వెళ్తాడు. ఆ శిక్షననుభవించిన తర్వాత

అతన్ని నరకం నుండి బయటికి తీసి స్వర్గానికి పంపటం జరుగుతుంది. ఎందుకంటే శాశ్వతంగా నరకంలో ఉండేది కేవలం దైవతిరస్కారులు మాత్రమే. కనుక ముస్లిం అయినవాడు ఏం చేసినా అతను శిక్షగా కూడా నరకానికి వెళ్ళడని భావించటం తప్పు.

١٥٩٨ ـ وَعَنْ أَبي خِرَاشٍ حَدْرَدِ بْنِ أَبي حَـدْرَدٍ الأَسْلمي، وَيُقَـالُ السُّلَمِـي الصَّحابي رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يَقُولُ: «مَنْ هَجَرَ أَخَاهُ سَنَةً فَهُوَ كَسَفْكِ دَمِهِ». رواه أبو داود بإسناد صحيح.

1598. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అబూ ఖిరాష్ హద్‌రద్ బిన్ అబూ హద్‌రద్ అస్లమి- కొందరి అభిప్రాయం ప్రకారం సులమీ సహాబీ (రజి) ఇలా తెలియజేశారు: తన సోదరునితో ఒక సంవత్సరం పాటు తెగత్రెంపులు చేసుకొని ఉంటే తను అతన్ని ఖూనీ చేసినట్లే లెక్క. (అబూదావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో వెలికితీశారు.)

*(సునన్ అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సంబంధాల తెగత్రెంపుల మూలంగా ఎదుటి ముస్లిం తీవ్రమైన మనోవ్యధకు గురవుతాడు. ఆ విధంగా ఒక ముస్లింని తీవ్రమనోవ్యధకు గురిచేయటం కూడా ఖూనీ చేయటంతో సమానమని ఈ హదీసులో చెప్పబడింది.

١٥٩٩ ـ وَعَنْ أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «لَا يَحِلُّ لِمُؤْمِنٍ أَنْ يَهْجُرَ مُؤْمِناً فَوْقَ ثَلاثٍ، فَإِنْ مَرَّتْ بِهِ ثَلاثٌ، فَلْيَلْقَهُ، فَلْيُسَلِّمْ عَلَيْهِ، فَإِنْ رَدَّ عَلَيْهِ السَّلَامَ فَقَدِ اشْتَرَكَا في

1599. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక విశ్వాసి తోటి విశ్వాసితో మూడురోజులకు మించి సంబంధం లేకుండా ఉండరాదు. ఒకవేళ అదే స్థితిలో మూడు రోజులు గడిచిపోతే ఆ తర్వాత అతన్ని కలుసుకొని అతనికి సలాం చేయాలి. అతను గనక ఆ సలాంకు ప్రతి సలాం చేస్తే ఇద్దరికీ పుణ్యం లభిస్తుంది.

الأَجْرِ، وَإِنْ لَمْ يَرُدَّ عَلَيْهِ، فَقَدْ بَاءَ بِالإِثْمِ، وَخَرَجَ الْمُسَلِّمُ مِنَ الهِجْرَةِ» رواه أبو داودَ بإسناد حسن. قال أبو داود: إذا كَانَتِ الهِجْرَةُ للهِ تَعَالى، فَلَيْسَ مِنْ هٰذَا في شَيْءٍ.

ఒకవేళ అతను (తన క్రోధాన్ని అలాగే కొనసాగిస్తూ) ప్రతి సలాం చేయకపోతే అతను పాపాత్ముడౌతాడు. సలాం చేసినవాడు మాత్రం తెగత్రెంపుల పాపం నుండి బతికిపోతాడు. అబూ దావూద్ దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికితీసిన తర్వాత, 'దేవుని కోసం సంబంధాలను తెగత్రెంపులు చేసుకుంటే మాత్రం అందులో తప్పులేదు' అని అన్నారు.

*(సుననె అబూదావూద్‌లోని అదబ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) సంబంధాల తెగత్రెంపులనేవి కేవలం అల్లాహ్ కోసం మాత్రమే జరగాలి. ఉదాహరణకు ఒకతను ధర్మంలో కొత్తపోకడలు (బిద్అత్‌లు) సృష్టిస్తున్నాడు లేక బహిరంగంగా పాపాలకు పాల్పడుతున్నాడు. ఎంతచెప్పినా తన బిద్అత్‌లను, పాపవైఖరిని విడనాడటం లేదనుకోండి అలాంటి వ్యక్తితో కేవలం అల్లాహ్ కోసం మాట్లాడకుండా ఉండటం, అతనితో తెగత్రెంపులు చేసుకోవటం ధర్మసమ్మతమే. పైగా అభిలషణీయం కూడాను. ఎందుకంటే దానిద్వారా అతను గుణపాఠం నేర్చుకొని తన తప్పుల్ని సరిదిద్దుకోవచ్చు. అంతేగాని ప్రాపంచికపు పొరపొచ్చాల మూలంగా మూడు రోజులకు మించి సంబంధం లేకుండా ఉండటం ధర్మసమ్మతం కాదు.

2) మూడు రోజుల తర్వాత ముందుగా ప్రత్యర్థికి సలాం చెప్పినవాడు ఉత్తముడు. ఒకవేళ ఆ రెండో వ్యక్తి సలాంకు జవాబు చెప్పకుండా హృదయంలో ఉన్న శత్రుత్వాన్ని ఇంకా పెంచుకున్నాడనుకోండి, అప్పుడతను పాపాత్ముడౌతాడు. సలాం చేసిన వ్యక్తి మాత్రం ఆ పాపం నుండి బతికిపోతాడు.